

గోల్నాక డివిజన్ కృష్ణానగర్‌లో వరద బాధితులకు బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, తహసీల్దార్ సంధ్యారాణి

వరద బాధితులకు బియ్యం పంపిణీ

గోల్నాక, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): గోల్నాక డివిజన్‌లోని మూసీ పరివాహక ప్రాంతాలైన న్యూకృష్ణానగర్, ఓల్డ్ కృష్ణానగర్, ఖాజాగరీబ్‌నగర్, సంజయ్‌గాంధీనగర్, ఫాతీమనగర్ బస్తీలలో వరద నీరు వచ్చి నష్టపోయిన బాధితులకు మంగళవారం కృష్ణానగర్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హిమాయత్‌నగర్ మండల తహసీల్దార్ సంధ్యారాణితో కలిసి 5కిలోల చొప్పన బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇండ్లలోకి నీరు వచ్చి నష్టపోయిన వారందరికి అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అందే అన్ని విధాల సహాయ సహకారాలు తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తహసీల్దార్‌కు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

42 శాతం బీసీ రిజర్వేషన్ల ఘనత సీఎం రేవంత్‌దే

జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు



మాట్లాడుతున్న దిడ్డి రాంబాబు

రాంనగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికలు నిర్వహిస్తున్న ఘనత ఆయనదేనన్నారు. ఈ నిర్ణయం వల్ల బీసీ కులాల వారు ప్రజాప్రతినిధులుగా అయ్యే అవకాశం కల్పిస్తుందన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని రేవంత్‌రెడ్డి జీవో 9 తీసుకువచ్చి అమలు చేయడం అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బీసీలందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని దిడ్డి రాంబాబు కోరారు.



లయన్ సూర్యనారాయణకు అవార్డు ప్రదానం చేస్తున్న సునీల్‌కుమార్, సురేష్‌జగ్నాని, శశికాంత్ తదితరులు


లయన్ సూర్యనారాయణకు బెస్ట్ అవార్డు

నల్లకుంట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ అధ్యక్షుడు, సాంస్కృతిక, సామాజిక సేవకుడు లయన్ డా. సూర్యనారాయణకు లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఏ జిల్లా బెస్ట్ కల్చరల్ కో ఆర్డినేటర్ (2024-2025) అవార్డు దక్కింది. మంగళవారం నగరంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో అవార్డును అందజేశారు. అలాగే లయన్ డా.కోటేశ్వరరావు, లయన్ డా.మహేందర్‌కుమార్‌రెడ్డిలకు శ్రీచక్రి అవార్డులు ప్రదానం చేశారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక.. బతుకమ్మ పండుగ

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ కె.లక్ష్మణ్

రాంనగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. అక్షర స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షురాలు కోవా ఉమ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జి.కిషన్‌రెడ్డి, డాక్టర్ కె.లక్ష్మణ్‌లు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు.



బతుకమ్మకుంట మైసమ్మ దేవాలయంలో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



అంబర్‌పేట మహాకాళీ ఆలయంలో దుర్గాదేవి అలంకరణలో..



ముషీరాబాద్‌లో మాతాజాగరన్ పూజల్లో పాల్గొన్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



గోల్నాక శాంతినగర్‌లో అమ్మవారి పూజల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



ఆర్టీసీక్రాస్‌రోడ్ లక్ష్మీగణపతి దేవాలయంలోని దుర్గామాత మండపంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కరుణించు తల్లీ..

ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు • భక్తులతో కిటకిటలాడిన దుర్గామాత ఆలయాలు • పూజల్లో పాల్గొన్న పలువురు నేతలు



దోమలగూడ హనుమాన్ ఆలయంలో ఆలయ చైర్మన్ ప్రసాద్, కార్పొరేటర్ రచనశ్రీ



మాతా జగరణ్ పూజల్లో పాల్గొన్న ఎంపీ లక్ష్మణ్, కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్, నందు



రాంనగర్‌లో అమ్మవారి పూజా కార్యక్రమంలో నిర్వాహకులు వీరారెడ్డి తదితరులు



గోల్నాక మైసమ్మ దేవాలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు



శంకరమఠంలో అమ్మవారి దర్శనం కోసం తరలివచ్చిన భక్తులతో కిక్కిరిసిన ఆలయం



అంబర్‌పేట శ్రీ మహాకాళి ఆలయంలో మెట్రోపాలిటన్ సేషన్ జడ్జి సుమలత, ఆలయ కమిటీ ప్రతినిధులు



చిక్కడపల్లి దుర్గామాత మండపంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, వినయ్‌కుమార్, శంకర్‌గౌడ్



కాచిగూడలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, కన్నె రమేష్‌యాదవ్ తదితరులు



హరినగర్‌లో దేవీ నవరాత్రి పూజల్లో బీజేవైఎం సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు మద్దూరి శివాజీ



చిక్కడపల్లిలో విశ్వశాంతి హోమం

భక్తి శ్రద్ధలతో ముషీరాబాద్‌లో మాతాజాగరణ్

ముషీరాబాద్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్‌లోని భరత్‌నగర్‌లో ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు జమాల్‌పూర్ నందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద మంగళవారం మాతా జాగరణ్ భజన, అఖండ జ్యోతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కార్పొరేటర్లు సుప్రియా నవీన్‌గౌడ్, పావని వినయ్ కుమార్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్ రావు, హరిబాబు యాదవ్, బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహలు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అఖండ జ్యోతి, కుంకుమార్చన, సామూహిక అర్చనలు నిర్వహించి అల్పాహారాన్ని పంపిణీ చేశారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకున్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అనంతరం అతిథులను జమాల్‌పూరి నందు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు శివాజీ, అయూష్, రమేష్‌రాం, బీఆర్‌ఎస్ నాయకులు సంగిశెట్టి రాజ్‌కుమార్, శివముదిరాజ్, బీజేపీ నాయకులు సదానంద్, విశ్వం, శ్రీధర్ పాల్గొన్నారు.



విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ బార్‌కౌన్సిల్ చైర్మన్ నర్సింహారెడ్డి తదితరులు

క్రీడలను ప్రోత్సహించాలి: నర్సింహారెడ్డి

రాంనగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : క్రీడలను ప్రతీ ఒక్కరు ప్రోత్సహించాలని తెలంగాణ బార్‌కౌన్సిల్ చైర్మన్ నర్సింహారెడ్డి, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.మల్లారెడ్డి అన్నారు. క్యారం పోటీల పట్ల యువత ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడల వల్ల మానసిక ప్రశాంతతతో పాటు పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఆనంద్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ క్యారం అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన క్యారం పోటీలలో గెలుపొందిన వారికి మంగళవారం బహుమతి ప్రదానం జరిగింది.

సదర్ ఉత్సవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా హరిబాబు

ముషీరాబాద్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సదర్ ఉత్సవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ముషీరాబాద్‌కు చెందిన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడ్ల హరిబాబు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన నియామకాన్ని ఉత్సవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ యాదవ్, యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్‌లు ప్రకటించారు.

'బీసీ సంక్షేమ' కార్మిక విభాగం అధ్యక్షుడిగా మణికంఠ

రాంనగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడిగా చెరుకు మణికంఠ నియమితులయ్యారు. మంగళవారం బీసీభవన్‌లో బీసీ కార్మిక సంఘం సమావేశంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పాల్గొని మణికంఠ నియామకాన్ని ప్రకటించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ, బీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.



బాగ్‌అంబర్‌పేటలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు తదితరులు



బతుకమ్మ ఆడుతున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు



బాపూజీ నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్, మహిళా కమిటీ నేతలు

తీరొక్క పూలతో..

అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

ముషీరాబాద్. అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట, కవాడిగూడ, రాంనగర్ ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఒక్కేసి పువ్వేసి సందమామ అంటూ మహిళలు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడి పాడారు. మహిళలతో పాటు నాయకులు కూడా పాల్గొని సంబురాలు జరుపుకున్నారు.



బతుకమ్మ వేడుకల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, కన్నె రమేష్‌యాదవ్ తదితరులు



గంగపుత్ర కాలనీలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు, యువతులు, చిన్నారులు



రాంనగర్ రామాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



అంబర్‌పేటలో బతుకమ్మల సందడిలో శంభుల ఉషశ్రీ, తదితరులు



కవాడిగూడ కొత్తబజార్‌లో బతుకమ్మ వేడుకల్లో ప్రథమ బహుమతి పొందిన మహిళను సన్మానిస్తున్న ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు



ముషీరాబాద్ భోలక్‌పూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చిక్కడపల్లిలోని వివేక్‌నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు